క్లుప్తంగా

అంబేడ్కర్ కలల సాధనకు కృషి చేద్దాం



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

బోడుప్పల్: మనందరం ఐక్యంగా ఉండి అంబేడ్కర్ కన్న కలల సాధన కోసం కృషి చేద్దామని అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య సూచించారు. ఈ నెల 6న జరగనున్న జై భీమ్ పండుగ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం బోడుప్పల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనువాద శక్తులు బీసీ, ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేయడానికి సన్నద్ధమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబాబు, రాపోలు శ్రీరాములు, బుగ్గ మైసయ్య, వడ్డె ఎల్లన్న, కామగల్ల బాబు, చిన్నింగల్ల మల్లేష్, నర్సింహ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ



మహాపడి పూజలో పాల్గొన్న దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: అశోక్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ యూత్ లీడర్ సీహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు చేసి పడి వెలిగించారు. స్వాముల భజనలు, నృత్యాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ పూజకు ముఖ్య అతిథిగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో అశోక్‌కుమార్, చంద్రశేఖర్, పీఆర్. ప్రవీణ్, బుసాని రఘు, దత్తు, ప్రవీణ్, మోహన్, ప్రభాకర్, గురు స్వాములు నర్సింహా, ఆనంద్, కుమార్,రాము పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏ లో కలుపొద్దు



మాట్లాడుతున్న మల్లయ్య

గౌతంనగర్: ముదిరాజ్‌లను బీసీ-ఏలో కలపొద్దని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏఎల్. మల్లయ్య అన్నారు. మల్లికార్జుననగర్‌లోని గంగపుత్ర సంఘం భవనంలో జరిగిన బీసీ-ఏ లోని 56 కులాల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చెందిన ముదిరాజ్‌లను బీసీ-ఏలో కలిపితే బీసీ-ఏ లోని 56 కులాల వారు నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, కుంట హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ పూర్వ విద్యార్థులకు హాస్టల్ భోజనాలు

ఉస్మానియా యూనివర్సిటీ: గ్లోబల్ అలుమ్ని మీట్-2023లో భాగంగా ఓయూ పూర్వవిద్యార్థులకు భోజన సదుపాయాన్ని క్యాంపస్‌లోని వివిధ హాస్టళ్లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదివారం అధికారులు తెలిపారు. ఈ నెల 3, 4 తేదీల్లో జరిగే కార్యక్రమంలో 4న మధ్యాహ్నం భోజనాన్ని ఆయా హాస్టళ్ల మెస్సులలో ప్రస్తుత విద్యార్థులతో కలిసి తినేలా ఏర్పాటు చేశామన్నారు. హాస్టళ్లలో జరిగిన నాటి మధుర జ్ఞాపకాలను పూర్వవిద్యార్థులు నెమరవేసుకొని పంచుకునేలా పాతబడి మూసివేసిన ఏ, బీ హాస్టల్ భవనాలను తెరువనున్నారు.

బీఆర్ఎస్ అధ్యక్షుడిగా పిడమర్తి రవికి అవకాశం ఇవ్వండి

ఉస్మానియా యూనివర్సిటీ: బీఆర్ఎస్‌కు రాష్ట్ర అధ్యక్షుడిగా పిడమర్తి రవికి అవకాశం ఇవ్వాలని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ బోరెల్లి సురేష్ ఆ పార్టీ జాతీయ నేత, రాష్ట్ర సీఎం కేసీఆర్‌ను కోరారు. ఆయన మాట్లాడుతూ.. చిన్న నాటి నుంచి విద్యార్థి నేతగా పోరాడిన రవి బీఆర్ఎస్ అధ్యక్షపదవికి అర్హుడన్నారు. గతంలో రెండు సార్లు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రవికి అవకాశం కల్పించిన సీఎం ఈసారీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని విజ్ఞప్తి చేశారు.

అగ్ని ప్రమాదం

రాంగోపాల్‌పేట్: మోండా మార్కెట్‌లోని ఓ పూజా సామగ్రి గోదాంలో అగ్ని ప్రమాదం చోటుచేసికుంది. ఆదివారం ఉదయం 2గంటల ప్రాంతంలో లక్ష్మణ్ అండ్ సన్స్‌కు చెందిన పూజా సామగ్రి గోదాంలో నుంచి మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు. గోదాంలోని సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కాల్చిన బాణసంచాతో అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

గుట్టకు గురి.. అధికారులేరి?

- కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు
- మధ్యవర్తులతో విక్రయాలకు పన్నాగం
- అధికారుల నిఘా లోపమే అంటున్న స్థానికులు



గతంలో ఉన్న రాజీవ్‌నగర్‌లో ఉన్న గుట్ట

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఎత్తైన గుట్టను కొంత మంది ప్లాట్లు చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. 1.07 ఎకరాల స్థలంలో 60 గజాల ప్లాట్‌లుగా చేసి వాటిని మధ్యవర్తుల ద్వారా ఒక్కొక్క ప్లాట్‌ను రూ. 15 లక్షల అమ్మకానికి పెట్టారు. ఇందులో భాగంగా ఇటీవల జేసీబీతో కొంత భాగాన్ని చదును చేశారు. అందులో ఒక ఇంటి బేస్‌మెంట్‌ను నిర్మించేందుకు పునాది రాళ్ల కూడా వేశారు. ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నా పాలకవర్గం, అధికారులుగాని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జేసీబీతో చదును చేసి..

- రాజీవ్‌నగర్ కాలనీలో సర్వేనంబరు 63/1లో ఎత్తైన ప్రభుత్వ గుట్ట ఉంది. ఒక వైపు ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించగా మరో వైపు ప్రభుత్వం వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మిస్తుంది. వీటి రెండింటి మధ్యలో ఎత్తైన గుట్ట ఉంది. నాన్‌వెజ్ మార్కెట్ నుంచి డబుల్ బెడ్ రూం ఇళ్ల వైపు వెళ్లేందుకు గుట్ట పక్కనే 12 అడుగుల మట్టి రహదారి ఉంది. ఈ రహదారినే ఆనుకుని గుట్ట ఉంది. అయితే స్థానిక అధిక పార్టీ నేతలు కొంత మంది మట్టి రహదారిని ఆనుకుని ఉన్న గుట్టను జేసీబీతో తవ్వి కొంత భాగాన్ని ప్లాట్స్‌గా చేశారు. వాటిని మధ్యవర్తులకు కమీషన్ ఇచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారనే మాటలు వినిపిస్తున్నాయి.

భరోసా కల్పిస్తూ ప్రచారం..

- 60 గజాల ప్లాట్‌లుగా చేసి ఒక్కొక్క ప్లాట్‌ను రూ. 15 లక్షలకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు. 60గజాల ప్లాట్‌లో ఒక రూం, హాల్, బాత్రూమ్ మేమే దగ్గరుండి కట్టిస్తాం. అంతేకాక ఎవరైన అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే అంతా మేమే చూసుకుంటామని ప్రచారం చేస్తూ విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే మటలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఒక విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. 9 ప్లాట్స్ 60 గజాల చొప్పున విక్రయించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా..

- దేవేందర్‌నగర్, అంబేడ్కర్‌నగర్ ఫేస్ 1, 2, రాజీవ్‌నగర్, గౌతమినగర్ కాలనీల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మూడు చోట్ల బెల్ట్ షాపులు, మరో రెండు చోట్ల కల్లు విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో రాత్రి సమయంలో ఆకతాయిలు గంజాయి తాగుతూ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలీసుల నిఘా లోపంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి అంటున్నారు స్థానికులు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి..

రూ. కోటికి పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలి. కబ్జాకు గురి కాకుండా సదరు భూమిని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలి. ఇప్పటికే స్థానికంగా కబ్జాకు గురవుతున్న స్థలంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాం. సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాం.

రచ్చ కిషన్, సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి

కబ్జా కానివ్వం..

ప్రభుత్వ స్థలాలు, భూములు అన్యాక్రాంతం కాకుండా బోర్డును ఏర్పాటు చేస్తాం. కబ్జాకు గురవుతుందని ఇప్పటికే పలువురు ఫిర్యాదులు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లో కబ్జా కాకుండా చూస్తాం.

సునీత, ఆర్ఐ



గుట్టను చదును చేసిన తర్వాత ఇలా..



బేస్‌మెంట్ కట్టేందుకు తీసుకొచ్చిన రాళ్లు

రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

బోడుప్పల్: టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డిని ఆదివారం మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో గణేష్ నాయక్, సాయిగౌడ్, శరత్‌గౌడ్, చేతన్, దీక్షిత్ ఉన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న కార్పొరేటర్

మల్లాపూర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ హోసన్నా, నెహ్రూనగర్‌లోని చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విజయ్‌కుమార్, చిన్నదుర్గయ్య, బాబు, పీఆర్ పాండు పాల్గొన్నారు.

వారాంతపు సంత

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గాంధీనగర్, దుర్గానగర్, అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతాలలో సోమవారం సైబజార్ (వారాంతపు సంత) నిర్వహిస్తారు.

వైద్య సేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రులలో సోమవారం గర్భిణుల వివరాల నమోదు, సాధారణ చికిత్సలు, హోమియో వైద్య అందిస్తారు.



ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎం.కె. బద్రోద్దీన్ ఆదివారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాచకొండ సీపీగా బాధ్యతలు చేపట్టినదేవేంద్రసింగ్ చౌహాన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. -కాప్రా

నృత్యం.. శోభితం



నూతన సంవత్సరం సందర్భంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నాట్య సంగ్రహ సంస్థ ఆధ్వర్యంలో 'నృత్య సంధ్య' నృత్య మహోత్సవాన్ని నిర్వహించారు. అమెరికా నుంచి వచ్చి వారి బృందంచే ప్రదర్శించిన పలు ప్రదర్శనలు అలరించాయి. -ఉప్పల్

కొత్త ఏడాది.. ముగ్గుల సందడి



గౌతంనగర్: మల్కాజిగిరి జోన్ పరిధిలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అల్వాల్, మచ్చబొల్లారం, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, గౌతంనగర్ తదితర ప్రాంతాలలో ఉదయం నుంచి ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

అభినందన



అల్వాల్: ప్రేయర్ పవర్ చర్చి క్యాంపస్ నాగిరెడ్డి గూడెం అజీజ్‌నగర్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకలకు వెంకటాపురం బ్రాంచ్ ప్రేయర్ పవర్ చర్చి వారు పోవడానికి అల్వాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ తోట దశ్మంత్‌రెడ్డి బస్సు సౌకర్యం కల్పించడంతో సిస్టర్ శశిస్టెల్లా, విమల, సంతోష్ తోట దశ్మంత్‌రెడ్డిని అభినందించారు.

కేలండర్ల ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా



కేలండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామంతాపూర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆదివారం మర్యాద పూర్వకంగా తమను కలవడానికి వచ్చిన వివిధ సంఘాల నేతలకు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణివెంకట్రావు, కక్కిరేని చేతనహరీష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరశైవ లింగాయత్‌కేలండర్‌ను ఆవిష్కరించారు. గుండప్ప, కుమారస్వామి, శివకుమార్, శ్రీనివాస్, చంద్రమౌళి, శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, భీమ్‌శెట్టి పాల్గొన్నారు.

ఉప్పల్: చిలుకానగర్‌కు చెందిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర కేలండర్‌ను టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా విడుదల చేశారు. గుజ్జ రాజేంద్రప్రసాద్ గుప్తా, తాళ్లపల్లి పరందాములు గుప్తా, శంకరయ్య గుప్తా, జిల్లా శ్రీనివాస్ గుప్తా, కలకొండ శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్



మల్లన్న దేవాలయంలో..

నూతన సంబురం... ఆలయాల దర్శనం

మల్లాపూర్: నూతన ఏడాదిలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేశారు. అనంతరం పలు కాలనీ నేతలు, బీఆర్ఎస్ నేతలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

ఉప్పల్‌లో..

- ఉప్పల్ చౌరస్తాలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు రాచకొండ సీపీ దేవేంద్రసింగ్ చౌహన్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి డీసీపీ రక్షితా మూర్తి, ఏసీపీ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు,



వేడుకల్లో పాల్గొన్న రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్

స్నేహపురి కాలనీలో..

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, డివిజన్ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మల్లేష్‌యాదవ్, వేముల మారయ్య, విఠల్ యాదవ్, కర్ణ, అంజి, రాజు, బుచ్చన్న, చంద్రశేఖర్, సుగుణాకర్‌రావు పాల్గొన్నారు.

డివిజన్ వార్డు కార్యాలయంలో..

కుషాయిగూడ: మీర్‌పేట-హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో ఆదివారం కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, బాలలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బాలరాజు, శేఖర్‌గౌడ్, నవీన్‌గౌడ్, సాయికుమార్, అహ్మద్, నరుందర్, పారిశుద్ధ్య కార్మికులు, బాలలు, ఎస్ఎఫ్ఏలు, జవాన్లు పాల్గొన్నారు.

ఈసీఐఎల్ చౌరస్తాలో..

కాప్రా: ఈసీఐఎల్ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలో కుషాయిగూడ డివిజన్ ఏసీపీ ఐపీఎస్ అధికారి సాధన రష్మి పెరుమాల్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు గురువారెడ్డి, నర్సింహస్వామి, రఘువీరారెడ్డి, ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.



కమలానగర్ సహస్రలింగేశ్వరుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

కాప్రా: ఆశలు, ఆశయాలు, సరికొత్త ఆనందాలతో న్యూ ఇయర్‌కు కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్ వాసులు స్వాగతం పలికారు. డిసెంబర్ 31న గత ఏడాదికి ఆట, పాటలతో వీడ్కోలు చెప్పి ఫుల్ జోష్‌తో 2023 కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. శనివారం అర్ధరాత్రి వరకు డీజే స్టెప్పులతో ఎంజాయ్ చేసిన యువత జనవరి 1న ఉదయం ఆధ్యాత్మికతతో ఆలయాలకు క్యూ కట్టారు. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని కమలానగర్ సహస్రలింగేశ్వర స్వామి ఆలయం, కుషాయిగూడ వేంకటేశ్వర ఆలయంతో సహా కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని ఆలయాలు న్యూఇయర్ సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయాయి.

అల్వాల్ బాలాజీ ఆలయంలో..

అల్వాల్: నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అల్వాల్‌లోని బాలాజీ శ్రీ వేంకటేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నరేందర్ మాట్లాడుతూ.. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.



వేడుకల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాలనీవాసులు



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు